శ్రీ ఆలపాటి వెంకటేశ్వర శతకము

SL No 675

13636

ఓం

శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము.

గ్రంథకర్తలు:

కవితావిశారద: అల్లమరాజు నారాయణరావు

బులుసు వెంకటకవి, వేమగిరి

గీ. ధీరవర్ణిత సత్కృత్య పారిజాత!
దేవ! అలిమేలుమంగామనోవిహార!
వరద! తిరుపతి శేషాద్రివాసవిభవ!
శర్వ! గోవింద! వెంకటేశ్వర! ముకుంద!

పబ్లిషర్సు:

రాము బుక్ డిపో.

రాజమండ్రి.

శ్రీతిరుపతి వెంకటేశ్వర శతకము.

గ్రంథకర్తలు :

కవితా విశారద: అల్లమరాజు నారాయణరావు,

బులుసు వెంకటకవి, వేమగిరి.

గీ. జన్మశనివారములు సేసి సంతుష్టాంతు
వెంకటేశ్వరు భక్తితో వెలసినట్టి
కన్నతల్లికిఁ గేల్మోడ్చి ఘనముగాను
నీదుశతక మల్లుదుమయ్య! నేర్పుమీఱ
శర్వ! తిరుపతి వెంకటేశ్వర! ముకుంద!

చ. నిరతము నీరజంబుదరి నిల్చి వసించిననైనఁ గప్ప యే
మెఱుఁగును పద్మసౌరభము నెన్నిదినంబులు గూడియుండినన్
సరసులరీతి తుమ్మెదలు జయ్యన వచ్చి మరందబిందువుల్
విరులు నలఁగకుండఁ గను వేగమె క్రోలెడుఁ జూడు శ్రీధరా!

ప్రకాశకులు:

రౌతు బుక్ డిపో,

రాజమండ్రి.

1948

సర్వస్వామ్యసంకలితము]

[వెల రు. 0-4-0

పిల్లారిశెట్టి సీతారామయ్య అండు సన్సు వారి
రాజమండ్రి: శ్రీరామముద్రాక్షరశాలయందు ముద్రితము.
Q. H. E. G. 76, Copies 500.

ఈశతకముద్రణకు విరాళములిచ్చినవారి లిస్టు.

శ్రీ	తవ్వాల వీరాస్వామిగారు	రు. 20-0-0	వేమగిరి
,,	వెలుగుబంటి వెంకటరావుగారు	5-0-0	,,
,,	వెలుగుబంటి వీరరాఘవులుగారు	5-0-0	,,
,,	రావిపాటి బాపినీడుగారు	5-0-0	,,
,,	రావిపాటి రామారావుగారు	5-0-0	,,
,,	విత్తనాల బాలకృష్ణమూర్తిగారు	5-0-0	,,
,,	విత్తనాల రామదాసుగారు	5-0-0	,,
,,	చామకూర వెంకటరాజుగారు	5-0-0	,,
,,	రావిపాటి వెంకటరాయుడు యీవెంకట సుబ్బారావుగార్లు	4-0-0	,,
,,	అల్లంపల్లి శ్రీరామారావుగారు	2-0-0	,,
,,	పసుపులేటి వెంకటరామయ్యగారు	2-0-0	,,
,,	మరుపూడి రామస్వామిగారు	2-0-0	,,
,,	గోర్తి పళ్ళయ్యగారు	5-0-0	నేదునూరు
,,	కోకా అప్పారావుగారు	4-0-0	యీదరపల్లి
,,	అడపా పట్టాభిరామయ్యగారు	5-0-0	,,
,,	కురచ వెంకన్నగారు	2-0-0	,,
,,	మోరం వనమయ్యగారు	2-0-0	,,
,,	కర్రి గురయ్యగారు	2-0-0	,,
,,	మొండ్రేటి లక్ష్మీపతిగారు	5-0-0	రాజమండ్రి
,,	నెత్సా లక్ష్మణస్వామిగారు	4-0-0	పసలపూడి
,,	కండవిల్లి వెంకటశెట్టి బ్రదర్సు	20-0-0	రామచంద్రపురం
,,	నల్లా రత్నమ్మగారు	10-0-0	యానాం
,,	మంతిన నారాయణమూర్తిగారు	5-0-0	,,
,,	వరిగల సూరన్నగారు	10-0-0	గెద్దనాపల్లి



భారత స్వరాజ్యసిద్ధి పతాకప్రతిష్ఠ సందర్భ ప్రార్థనమరణము

శ్లో॥ హిందీరాజ్యరమాంక పూర్ణవిభవే! హే ప్రేమసంధాయకే!
వందే లోకశుభార్ణవే! సురుచిరే! బృందారకశ్లాఘినే!
వందే; దివ్యస్వరాజ్యసిద్ధిప్రభవే! వాస్తవ్యమార్గప్రదే!
వందే; భారతదాస్యముక్తి కరణే! వైజయంతీ నమస్తే ॥

కీర్తిశేషులైన భారతవీరపుత్రుల స్మారకస్మరణ

సీ. భారతరాజ్య మహారాజతిలకమా!
బాలగంగాధరా! వందనములు
లలితసాహసధీర లజపతిరాయాఖ్య!
పంజాబు సింహమా! వందనములు
శ్రీమంత నుతభాష! చిత్తరంజనదాస!
వంగదేశవ్యాఘ్రము! వందనములు
లోకపూజిత కవిత్వాలోల! కవిచంద్ర!
వరరవీంద్రా! నీకు వందనములు
అలీసహోదరా భీలకిశోరమా!
మంధరాచలయుగ్మ! వందనములు
నటరాజనుతిపాత్ర! నాగేశ్వరాభిఖ్య
భరతదేశోద్ధార! వందనములు

ఆంధ్రావనీరత్న! హా! దుగ్గిరాల గో
పాలకృష్ణా! నీకు వందనములు
యోగమాయారూప! భోగరాజ్యోప సు
భాష్యసైన్యాధిపా! వందనములు

గీ. భారతజననీ గౌరవ ప్రాణరక్ష
ణార్థమై తనూత్యాగంబు సద్ది సల్పి
దివిజ సంస్తవసులు గొన్న దేశభక్త
వర మకుట నిభ త్రితయమా వందనములు.
(త్రితయము=భగవత్ సింగు రాజగురు సుక దేవులు)

సీ. కృతయుగాలంకారనుతి పాత్రతను గన్న
మాంధాత సమరముల్ మానడయ్యె
త్రేతాయుగంబున శ్రీరామచంద్రుండు
రాక్షసాంతమునకై రణముజేసె
ద్వాపరాంతమునందు ధర్మరాజాదులు
దలపడి పోరుటల్ తప్పరయ్యె
కలియుగంబునగూడ కాంక్షించి రాజ్యంబు
పాశ్చాత్యులకు పోరు ప్రబలమయ్యె
గీ. పుడమిపుట్టినదాదిగా భువిని మనము
కని వినంగను లేనట్టి కార్యమిపుడు
ప్రాణబలి అర్థబలిలేక భరతరాజ్య
రమను మనగాంధి శాంతియుద్ధమున గెలిచె.

గీ. జై! సహాయనిరాకరణాయుధంబు
రాట్నచక్రంబె బాంబుగా రమణ దాల్చి

బ్రిటిషుసామ్రాజ్యబలముతోఁ బ్రీతిఁ బోరి
భరతస్వారాజ్యసంసిద్ధిఁ బడసె గాంధి.

క. మనభాగవతపురాణము
ఘనుఁ డావ్రహ్లాదుఁ డెట్లు ఘనశాంతముతో
తనతండ్రి హేమకశ్యపుఁ
దునుమాడెను నటులె మనకు దృష్టాంతముగా.

గీ. దైవబల మొక్కటికిన్నైనఁ దప్పకుండ
జయము సేకూర్చి తీరును శాశ్వతముగ
శాంతితత్వంబు నన్నిట శస్త్రభయము
పశుబలము లన్ని వృథమౌను భరతభూమి.

భారత స్వాస్థ్యము

సీ. దక్షిణాఫ్రికయందు దయఁజూపిరేకాని
శత్రుత్వం చెవ్వాఁపు జంపలేదు
బ్రిటిషు దేశమునందు ప్రేమఁజూపిరికాని
తమవిరోధియటంచుఁ దలచ లేదు
అమెరికాఫాసు లీయుగాగ్రగణ్యుని విష్ణు
శాంతుఁ డంచర్చనల్ చాల పాడు
తొలిపిరేకాని గరళభావములేదు
ఖండాంతరములైనఁ గఱకులేదు

గీ. శస్త్రధారులరగుచు రక్షణముఁ జక్కఁ
జేసిరేకాని మోసంబుఁ జేయలేదు
గాంధిదేవుండు మనకింకఁ గానవచ్చు
వెలుఁగురోజులు వచ్చునా? వీరమాత!
కరము కన్నీళ్లు నదులుగాఁ గార్చెదేల? 4

సీ. హరికి సంకీర్తనంబు హరిజనోద్ధరణంబు
స్వర్ణాభరణమంచు సాదరించు
భారతదేశసౌభాగ్య సంపల్లతల్
కొనవాడకుండ రక్షణ మొనర్చు
రమణీయరాట్నచక్రము హస్తమునఁదాల్చి
సీమలన్నియు కీర్తిఁ జెందఁజేర్చు
హిందూముసల్మాను లేకంబుగానుండు
పూతసూత్రంబులు బోధపఱచు

గీ. వార లెవరింక మాకు నీ వంటివారు
మాయ నన్మట్టరాకు నా మాలకాకి
యనెడి చందాన దివికేగి తౌర! శాంత!
ధీర! సద్గుణధామ! గాంధి! మహాత్మ! 1

ఉ. భారతసూర్య! గాంధి! నినుఁబాసినదాది మహావిపత్తునన్
గూరుకురాక యెంతయును గోడున మాడుచు దిక్కుమాలియున్
భారతమాత దూడనెడఁబాసిన ధేనువుబోని విన్ననై
భోరున నేడ్చుచున్నది; ప్రభూ! హరి! గాంధి! సుగంధధీనిధీ! 2

ఉ. భారతరాష్ట్రమొక్కటె విపద్దశమున్గుటలేదు తండ్రి! నీ
పేరు స్మరించుసాగర విశాలపరీతసమస్తఖండముల్
తీరులుదప్పి భూరిపరిదేవనముల్పొదచల్లుచుండిరి! యీ

ఘోరము దుర్భరంబు సమకూర్చినహంతకుఁడొందు దుర్గతుల్
నారకమందు నిందు భువనంబులు సంతసమందునట్లుగన్
శ్రీరమణీమణీహృదయ సేవితగాంధి! మహాత్మ! మానతుల్. 3

భారతమాతకు ఓదార్పు

గీ. పావనాకారు నాజానుబాహుచక్రి
కరుని శ్రీకారకర్ణుని కలుషహారుని
ధీరు! కరుణాబ్ధి విమలగాంధీమహాత్మ
మానసంబున భజియింపుమా సతంబు
విశ్వగుణఖని! భారతవీరజనని! 5

ఓంశ్శాంతిశ్శాంతిశ్శాంతిః.

30—1 48

ఓం

శ్రీరస్తు

శ్రీ మహావిష్ణవే నమః

శ్రీ తిరుపతివెంకటేశ్వర శతకము.

—ఏకప్రాస చంపకమాలా వృత్తములు—

చ॥ సిరులకు, మోక్షసంపదకు, సిద్ధపదంబుల, కెల్లకామముల్
తఱుఁగులు లేక తీఱుటకుఁ, దాపసులౌటకు, శ్రీకరారి సం
గర విజయధ్వజంబు గలకాలముగొంటకు, నీవె దిక్కుగా
తిరుపతివెంకటేశ్వర! సుధీపతి! చారుశరీర! శ్రీధరా! 1

చ॥ పరములకున్, పిశాచముల ద్రోల్చుటకున్, కలినాయకుండవై,
వరలుటకున్, పవిత్రతల వైష్ణవధర్మల, సాధుజీవనం
బరలెలు నిష్కళంక మగు తావుగఁ జేయుట, కీవె జెట్టివౌ
తిరుపతివెంకటేశ్వర! సుధీమత! చారుశరీర! శ్రీధరా! 2

చ॥ పరమపదాధిపా! పతితపావనమూర్తివి, ధర్మకీర్తి! దా
శరథివి, శేషతల్పుఁడవు, సాధులసేవల వర్ధిల్లుచున్
తిరుగుచు దివ్యరత్నమణిదీపికవై వెలుగొందుచుందువో
తిరుపతివెంకటేశ్వర! సుధీమతి చారుశరీర! శ్రీధరా!

చ॥ తిరుపతివెంకటేశ్వరుల, ధీరుల, సత్కవివందితార్యులన్
పరమనిరంజనాత్ములను, వ్యాసుని, బమ్మెరపోతనార్యునిన్
స్థిరముగ సర్వపండితులఁ దెన్గున సంతటవేఁడి, కొల్తు నిన్
తిరుపతివెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 4

చ॥ గురుఁడవు తల్లిఁ దండ్రివని గోపకుమారక! నిన్ను నమ్మి! నీ
చరిత మెఱుంగకున్నను, నసాధ్యుఁడనైనను, వ్రాయ నెంచితిన్
సురుచిరమైన నీశతక సోమలపద్యము లాదరింపవే!
తిరుపతివెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 5

చ॥ సరసమహీపపుంగవులు, సచ్ఛతకంబులు నీకు నెన్నియో,
మురువుగ ముద్దుగా మకుటముల్ పరిగూర్చి రచించినార లా
తెలుఁగున నుండకున్నను మదీయము భక్తిసుధాప్రపూర్ణ మో
తిరుపతివెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 6

చ॥ అరయ ననేకవత్సరము లయ్యెఁగదా! మధుసూదనా! హరీ!
పరమమునైన నీశతకభారము నుంచుట కెంచి నెమ్మదిన్
తర మది నేఁటికబ్బెనుగదా! తలంచెను నాదుపుట్టువో
తిరుపతివెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 7

చ॥ కరువలిముద్దుబిడ్డఁడును, సుఖంబుగ సత్కవితాప్రసంతిలో
పొరలి మహానుభావులకు పుచ్చుట నిచ్చలు నింపుకబ్బముల్
విరచన సేయునట్లు పదివేలకు నెమ్మది సొచ్చుఁగాక! శ్రీ
తిరుపతివెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 8

చ॥ సురగురువౌ బృహస్పతిని, సూతుని, వ్యాసజుఁ బుట్టచూలినిన్
నరసురయక్షకిన్నరుల, నాగకుబేరుల, సిద్ధసాధ్యకిం
పురుషుల, సర్వసత్పురుషముఖ్యుల నెన్ని రచింతు నీకథన్
తిరుపతివెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 9

చ॥ దురితనివారిణిన్ కనకదుర్గను, భర్గుని, విఘ్ననాథునిన్
సరసిజసంభవున్, నయవిశారదు నారదు, శారదాంబనున్
దరహసితాస్య నాంధ్రిని, సనాతనభారతసాధ్విఁ గొల్చెదన్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 10

చ॥ కొఱకొఱలాడుట ల్విడిచి కోరిక లెన్నియునున్న సన్నియున్
సరసని దీర్చి వేమగిరి సాఁకెడు శీతలకొండ బమ్మకున్
మొఱ విను పోతురాజునకు, ముత్తియాలమ్మకు నేల దండముల్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 11

చ॥ నరహరివై, కృతంబునను, సనాతనరాముఁడవౌచుఁ ద్రేతమున్
సురతము గోపగోపికల శోభలు మాన్పిన గొల్లవయ్యు ద్వా
పరమును, నేలినాఁడ విది పాపపుఁగాలము నీవె నావ; శ్రీ
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 12

చ॥ అరమరలేల? నీయడుగు లానినచోట్ల, మనోహరాహ్వాయ
స్మరణ మొనర్చు సంస్థలను జక్కఁగ నాఁటికి నాఁడు పెంపుతో
మెరపులతోడ నింపుచును, మేల్గిడు మేలిమిమూర్తి వచ్చుతో !
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 13

చ॥ కరిగమనన్, శుభాంగిని, ముఖంబునఁ బున్నమచంద్రుఁ డున్నసుం
దరిని, రమావధూటిని, సదా యురమందునఁ దాల్చి భక్తమం
దిరముల సంచరించు తొలిదేవుఁడవంచును నమ్మినాఁడనో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 14

చ॥ కరికిని నీకుఁ జెల్మిగల కొలఁపుఁబేర్మి హృదంతరాళమున్
నిరతము నాపదన్ నెఱపి నిస్తులమంజులవార్తరంగముల్
పొరలుచునుండు మాడ్కి యదుభూషణ ! నాల్కనునాట్యమాడుమా
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 15

చ॥ కిరివము, మీనరాజము, ఖగగణంబుల బెద్దవై, ధరా
మరకులమందు రాముడవు, మాన్యవృష్ణి మతి గట్టిబాపడౌ
ధరను సఘాంధకారమును, దగ్గుము చేసిఁ చేల్పు దేవరా!
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 16

చ॥ స్మరజనకా! త్రివిక్రమ! సుదర్శనధారి! సునామరామ! మం
ధరగిరిధామ! వారిధినివాస! కర్తృ! సుదర్శనధరా!
సురపతిగర్వభంజన! త్రిలోకభయంకర దానవఖండనా!
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 17

చ॥ ధర, ఖగనాధిపాత్మజ, విపద్భుజ త్రిముని సేవలు సంగయున్
తురకలకూతు బీబియును, తోడుగ నిడగ సంక సంకలన్
తరుణులు నీకు ముంగలను దాసుల నెప్పుడు సేవ సమ్మురో
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా 18

చ॥ గుఱుతుగ శేషశైలమున గోవుల గాచిన గొల్లచక్రి ; నీ
కరమున నేత్ర మచ్చోటను గాంచఁబడున్ ! నాటి నేటికిన్
దరిసెన మేదుకొండలను దాటిన నిత్యువు మోహసాగరా!
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 19

చ॥ పోరఁబడి యాదిలక్ష్మి నిజమున్ గ్రహియించక యట్లె మున్ను; నీ
దరి నిలుచుంట నేరమని ; తామసమూర్తివినై కులాంగనన్
దఱిమితి వీ యుగంబునఁ బదార్థ మహోత్కటి సాహసోపమై
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 20

చ॥ చెఱ విహరించునాఁడు, తమశీల మహాత్ములు బాసినుండి యెం
దరుగనినాఁడు, దీక్షల కయాచితభంగము లేనినాఁడు; సం
బరములు దేశదేశమున మంచుగఁ జల్లిన గాంధిదేవునిన్
సరసిజజాతతుల్య విలసద్గుణకస్తురిబాయి నైంతు; సో

దరుని త్రివిక్రమప్రశస్తనిజదంష్ట్రలు దాల్చు శరీర స్వధీ!
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 21

చ॥ సిరియును, భూమిదేవియును, చేరి కరంబుల బ్రేమజూపఁగా
పరిమళి వీచె మూఁకలిరక్షఁ పలి పెటెచి, గూఁడుచుంట, నీ
కిరుమతిశ్చర మేలయును, నెయ్యము లందు నాటుమంటివా?
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 22

చ॥ కలిమియురాగ సాధ్వి గను కాంతను కౌతుకంబు ప్రాయుగా
మరిమరి క్రొత్త ముద్దులను మోకదలించుచు నీకు ముక్కిడన్
తలఁపవరోపకారములు తప్పక చేయించు మక్కువ
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 23

చ॥ కరిముఖుఁడు సర్వశ్రీముఖ ప్రథమంబున పూజలిచ్చుచున్
పరమకృపార్ద్రచిత్తులయి సర్వము బల్కఁగఁ జేరుకుండిన్
సరసకవిత్వ మొప్పు లీలఁ బక్కఁగ జెట్టు నిరంతరు గన్గొనన్
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 24

చ॥ వరకవితల్ రచించి నిను వాక్కుసుమంబులఁ బూజజేతుమే
నిరయము లొందకుండ మము నెపరి నుంచుక కావుమయ్య మా
వెఱపును దీర్చుమయ్య; యల విష్ణుపదంబును జేర్చుమయ్య శ్రీ
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 25

చ॥ నరుఁడయి జన్మమెత్తి హరినామము నల్కని జిహ్వ జిహ్వయే;
అరమర లేక సేవహరహంబును గొల్చిన, నీ సుకీర్తనల్
సరసవిహీను లల్గినను జంకకు భక్తికి లోప ముండునే?
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 26

చ॥ తిరుమల వాసయోగ్యమని దేవమునీంద్రకదంబకంబులన్
సరగున వీడి వచ్చితివి సర్వము, నీకయి, వేయివర్షముల్

మొఱలిడి ప్రార్థనల్ సలుప మ్రుచ్చిలి, యీనగమందు నుంటివా?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 27

చ. వరము లొసంగి నిజనుల, పాపములన్ దొలఁగించ వచ్చితో?
సురలకుఁ జాలసౌఖ్యములు సూఱెతి నీనరలోకవాసులన్
కరుణఁ దరింపఁజేయుటకొఁ గావున, కంకణమున్ ధరించితో ?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 28

చ॥ పరమపదంబు నీ మురికి పట్టు కదాయని భక్తబృందముల్
స్మరణ మొనర్చి దర్శనము సక్కఁగఁ జేయుచు మ్రొక్కు లిచ్చుచున్
మురియుచునుందురు నిన్ను గని మోక్షము నొసఁగెదవంచు నమ్ముచున్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 29

చ॥ కరిపతి నేలినావు; మునికాంత నహల్యను బ్రోచినాఁడ వా
పరమపతివ్రతామణికి పాండవపత్నికి, వస్త్రదానముల్
కరుణ నొసంగి మానమును గాచినదైవము నీవ కావొకో?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 30

చ॥ దురితము లాచరించియును దుష్టులు నీ పెనుకొండ నెక్కినన్
వరము లొసంగి వారినిజ వాంఛితముల్ సమకూర్తువంట; నీ
సరి కరుణామయుండగున నన్యని దైవము లేఁడుసూ మహిన్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 31

చ పరమమునీంద్రులైన నినుఁ బ్రస్తుతిఁజేయక ముక్తిమార్గమున్
ధరఁ బడయంగఁజాలరఁట; తావకదర్శనభాగ్య మబ్బినన్
సురనరయక్షకిన్నరులు సూరిజనంబులు గాంత్రు మోక్షమున్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 32

చ॥ కలివని, కాలభేదమని, కాంక్షలు బూనుచు జాతివైరమే
ఘురవనుచున్ నశించుటకు హిందువులన్ యవనుల్ రణస్థలిన్

నటికుచు ప్రాణహింసలకు నాటక మాడుట గంటిమయ్య శ్రీ
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 33

చ. తరములనాటినుండియును తాతలు తాత గడించు సొత్తులన్
సరగున వీడి మెట్టెటులొ జాయల బిడ్డల తల్లిదండ్రులన్
మొఱలిడు సర్వమున్ విడిచి బోవుచు నుంటిరి భారతీయు లో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 36

చ. తిరుపతి కొండపై నిటులు చీకటికోడను గూకుచుంటివా ?
భరతుని రాజ్యరత్న మిది భారతదేశము పుణ్యభూమి యీ
తెలుగున నిక్కమూలితిమి నీవుల బోవు సురాసురరక్షకా ;
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 37

చ. విరసము నీ కపస్మృతము పసివసముగాఁ గనుచుంటి వింతయున్
తురకలు భారతీయు లిటు దుంపుడుకుంచనమొంది జీవులన్
కటకట కుత్తుకల్ నఱికి కాలువిపోయిలికిఁ బంపుచుండి రో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 38

చ. హరహర యింతపాతకము? హాయిగ భారతమందిరంబులన్
సురలు సుఖంబులన్ యశము చూఱలుగొందుమటంచు నుండఁగా
సురణము తెల్లడన్ గనిగి మానవకోటి నశించుచుండెఁగా
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 39

చ. హా పరికానుపం నెఱచి యా ద్వితిగుండెడి యున్నమిన్నలన్
బఱణయు మయ్యో నారదునిపల్కుల నూటపదారు వేవురన్
సిరిగలవాఁడ వౌట సది చెల్లెను నిప్డు నిజామురాజుచే
చెఱఁబడి దుఃఖముల్ బడెది చేడెలఁ గావ విదేమి కర్మ మో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 40

చ. కరి మొఱ విన్నవీను లవికావాకొ? ద్రోవది మొఱ్ఱ గాదొకో?
వరవనుజాత్మజధ్రువుల బాలురయేడ్పులు గానొ? రావా? స్తో

దరులను సాధ్వుల న్ననుట తప్పని మానము దాల్చు టొప్పునే?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 41

చ. కరముల శంఖచక్రములఁ గైకొని దుష్టుల కంసుఁడాదిగా
పరులను హింసఁబెట్టు కడుఁబాపుల నొంచి సుభక్తరత్నముల్
పరమవిధేయులై మెఱయు పాండవులన్ కరుణించి బ్రోవవే
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 42

చ. నరుడఁట రాము డావనజనాయకుఁ డంగన గోంగిలింప; సా
గరమును దాటి వార్నిధికి కట్టు బిగించి ఘను కోఁతిమూఁకతో
సరసర రాక్షసాధముల సంగరమందు వధించి సీతతో
మరల నయోధ్య కేగుట అమానుషచర్యలు నీప్రతాప మో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 43

చ. నరహరి ! శౌరి ! కృష్ణ ! యదునందన ! మాధవ ! శ్రీజనార్దనా !
గిరిధర ! కంబుకంఠ ! మునిగేయ ! త్రివిక్రమ ! భక్తవందితా !
మరిమరి నీదునామములు నా యొకజిహ్వ పఠింపఁ జేయుమా !
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 44

చ. దురితములెల్లఁ బాయుటకు తోడ్పడుఁ భక్తి నమస్కరించెదన్
పరమపదంబు నందుటకు పాపములన్ బడి లేవకుండెడిన్
పరిమళగంధధూపములు భక్ష్యము లారతు లిష్టిఁ బూజలన్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 45

చ. పరులకుఁ జేతనైన హితవాక్యము లిచ్చుట తప్ప కెప్పుడున్
ధర నపకార మెవ్వరికిఁ దల్చుట మానని కాదు; నిత్యమున్
హరిని స్మరించి సత్కవిత లల్లుట మాకు దృఢవ్రతంబు లో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 46

చ. దురితములన్న కర్మముల దుర్గతివు ఘోరము మాకు నెప్పుడున్
పరులధనంబటన్న విషపానము గౌరవకష్టహేతువౌ

తలచుగ సేవఁ జేసెదము దైవసమానుల నెట్టిదుగా · సరే
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 47

చ. నరకృతు లిచ్చు కైసరులు నారకదుఃఖను బొందఁగావలెన్
పరమపవిత్రితల్ సెడును పద్యములా; రసహీనముల్లదా
హరి కిడు కబ్బ మెంతయు మహత్త్వము సుస్థిరకీర్తి వెల్గదే ?
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర! శ్రీధరా ! 48

చ. ధర నల సింగభూపతికిఁ దాఁ గవితాసుత నియ్యలేక శ్రీ
హరికి నొసంగి పోతనమహర్షి యశస్సుఁ జిరంబు నిల్పెగా
పరమపదానుబోధయుతభాగవతంబుఁ దెనుంగుఁ జేసెగా !
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 49

చ. నరునిఁ గుబేరుఁ జేయుదువు నమ్మినదాసుని కన్ని యిచ్చుచున్
సిరులను బుగ్గిచేసెదవు శీఘ్రము నీదయ దప్పు దుర్జనుల్
దురితవినాశ ! నీకృపకు దూరులు మోక్షముఁ బొంద నేర్తు రో
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 50

చ. పరిమళగంధపుష్పములు భక్తులు నీ కిడి కొల్చినంత నా
దరణము జూపె బిడ్డలని దారుణదుఃఖముల న్హరింపవే
విరివిగ నీచరిత్రములను వేమరు లిట్లు రచించుచుండఁగా
దరిసెన మియ్యఁజాల విధి ధర్మమె ? భక్తజనావనా ! ప్రభూ !
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 51

చ. పరసతిఁ గోరి రావణుఁడు ప్రాణము వాసెను రామమూర్తిచే
పరసతిఁ గోరి కీచకుఁడు ప్రాణము వాసెనుగాదె ? భీముచే
పరవనితాభిలాషులకుఁ బ్రాణము మానము శూన్యమౌనుగా
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 52

చ. పరసతిఁ గూడి దైత్యకుల వైరి యుపస్థుల మేనఁ దాల్చఁడే !
పరసతి గూడి చంద్రముఁడు పాండురరోగము సంగ్రహింపఁడే ?
సురపతిభార్యఁ గోరి నహుషుం డహియై పడె; శాపతప్తుఁడై
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 53

ఉ. పరులను బాధపెట్టి తమప్రాభవము ల్నిలుపంగఁ జూతురే ?
పరులధనంబ్ము దోఁచుకొని పట్టణముల్ వెడలంగఁ గొట్టరే ?
తురకలు దారుణంబుగ విదుల్చుచు హిందువుల న్హరింపరే ?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 54

చ. పరమపవిత్రమైన మనభారతధాత్రిని బుట్టినారు వా
రిరుగును పొర్గువారలయి యిప్పటికి న్మన కాపులైరి; భీ
కరతరకృత్య మూను తురకల్ సహజన్ములు మాకు సోదరుల్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 55

చ. సురలకుఁ గల్గు కష్టములు సుంతయు సైఁప వనాదినుండి; భూ
సురులకు దేశభక్తులకుఁ జూడఁగ మిక్కుటముల్గదా వెతల్
మురహర ! పొంగుచుంటి వది మూర్ఖులబుద్ధి కనాయువాఁడవా?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 56

ఉ. నరకులమందు జన్మమయినన్ జముఁ డిచ్చు కడింది శిక్షలన్
నరకమునందుఁ బొందు టది న్యాయము మానవలోకమం దిటన్
నిరయము లెన్నియో కలిగె నీదయ లేక నిజాము న్నవాబుచే
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 57

చ. వరజననస్థలంబు ఘటమంట; నివాస మరణ్యమంట; కా
పరిజనముల్ మృగంబులట వస్త్రము లెన్నఁగ నారలంట; తా
నరయఁగఁ గందమూలములె నాకలికై దినుచు న్నగస్త్యుఁ డా
శరుఁ డొక్క గుక్కకు న్విపుల సప్తసముద్రము లింకఁ జేసెఁగా
తరుణతపోబలంబుగల ధన్యుల కెద్ది ! యసాధ్య మద్రిపా !
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 58

చ. చరణవిహీను డంట; రథసారథి చక్రము నొక్కడంట మేల్
తురగము లేడు గట్టునట తొందరగాను ప్రయాణమంట; యా
యరదము బోవు టాకసమునం దఁట; భానునిగాథ చిత్రమో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 59

శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము

చ. పరమపతివ్రత ల్యతులు భాగవతార్యులు; విప్రులున్ దిగం
బరులును సాధుసత్త్వములు వల్కెడు సూక్తులు దప్పఁబోవు; కం
దరగగనాగ్రవాటవుల దాఁగిననైన మరేమియైననున్
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా!

చ. సురలను గొట్టి రాక్షసులు శూరత రాజ్యము నేలినార లా
సురరిపువంశనాశనము సూక్ష్మముగా హరిచేసి రాజ్య మా
దరమున దేవతాళి కిడి తన్పెను; యుద్ధము లంత మానెనే!
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా!

చ. ధర నిఱుపేదఁ గాచు టది ధర్మము సజ్జనులైనవారికిన్
సిరిగలవారి కెల్లరకుఁ బెద్దగ తోఁచినఁ దోఁచుఁగాక! భూ
సురులకు పెట్టఁగూడదని శూద్రులు నేఁ డది త్రోసినారుకా?
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా!

చ. విరులను పూజలందు నలిపేణులకొమ్ముడులందుఁ దాల్చరే?
వరకవు లావిధంబున సభాభవనంబులఁ బూజసేయుటా
విరసము లాడుచుందు రవివేకులు విద్దెల రిత్తనాల్కలై
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా!

చ. గురువుల నిందఁజేసి మను కూళల కాయువు గొప్పయౌనె? వే
మరు గురుదూషణంబులను మానక జేతు రదెంత పాపమో?
సరసులు జ్ఞానులన్ సుగుణసంపద గల్గినవారి మెచ్చరే?
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా!

చ. వరుసగ చద్దిబువ్వఁ దిను వాంఛిత మే మనుకొందు? గోవులన్
పరిసరమందు మేఁపుచును బాలురతోడను గూడి కానలో
బ్బసరి నీచరిత్రమును సత్కవి పోతన వ్రాసెఁ జక్కఁగా
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా!

చ. పరవనితాభిలాషివలె పల్వుర స్త్రీల వివాహ మాడుటల్
చిఱుతలు గొల్లబొట్టియలు చెంపలఁ గొట్టఁగ నవ్వుచేష్టలున్

దురము నొనర్చి రుక్మిణిని దోర్బలశక్తి వరించి తెచ్చుటల్
సరళము కుబ్జతోడ సరసంబులు విన్న నుపేంద్ర! సొంపులౌ
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 66

చ. చిఱుతనమందు రాధనినుఁ జెంగలు గిల్లుచు ముద్దులాడుచున్
మరులను గొల్పి కౌఁగిలిడి మారుని కేళిని దేలు చిత్రముల్
సురలకు నబ్బురం బగుచు స్తోత్రము సేయుట లయ్యో నీపనుల్
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 67

చ. పరమమునీంద్రులైనఁ బరమాత్ముని సంస్మరణం బొనర్చుచున్
వరసుకుమారరూపవరవర్ణినులం గని భ్రాంతిగల్గి సుం
దరులను తెప్ప వేయఁగనె చూచి మరుల్ గొనుచుందు రయ్యయో!
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 68

చ. పరసతు లెల్లఁ దల్లులని భావములందు దలంచఁగావలెన్
పరధన మన్న హాలహలపాన మటంచుఁ దొలంగఁగావలెన్
పరులను నింద సేయుటలు భంగమటంచును వీడగావలెన్
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 69

చ. తిరిపము నెత్తి నిన్ననుట దివ్యమటంచుఁ దదేకదృష్టితో
తిరుగుచుంటి మిత్రు లది తీర్పుట ధర్మము పేదనోటచే
చిరమరలేని చిత్తమున శీఘ్రము వచ్చెద నీదుకొండకున్
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 70

చ. వరరఘురామసత్కథను వ్రాసిన ధీరుఁడు పుట్టమాలి తా
నిరతుగ మాలఁడై యవతరింపడె; యాదికవీంద్రుఁడై యిసీ!
హరహర యంటరానికథ యంచును బాడఁబు లెల్ల వీడిరే;
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 71

చ. సరసులు పండితోత్తములు సత్కవివర్యులు లేరె పంచముల్ ?
వారిని సంస్మరించు భక్తమణులై మణులై కొనరే సుఖంబులన్ ?

గురుతరకీర్తి నందుఁ డెదఁ గోరిన శ్రీహరి మోక్షమియ్యఁడే ;
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 72

చ. సురలకు సర్వసౌఖ్యములు చోద్యముగా గలిగించి వారి ని
ర్జరులుగ శాశ్వతంబుగను స్వర్గనివాసులుఁగా నొనర్చి యీ
నరులకు నష్టకష్టములు న్యాయమె ; వ్రాయుటలో శివా హరీ !
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 73

చ. సిరులకు నెన్నొ కష్టములు చెందినఁగాని లభించ వక్కటా !
పరులకు సేవఁజేసి కులపౌరుష మీల్గినఁగాని పొట్టకే
సరిగను తిండి లేదుగద చాలును నీదయ యిట్టిదేకదా !
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 74

చ. పురుషులయందు పుణ్యములు పూర్తిగ జేసెడువారివర్తనల్
సరసులు చూచి మెచ్చుదురు సత్కవులు న్నుతిఁజేయుచుందురు భూ
సురులును మానులున్ దయను జూచి శుభంబులు పల్కుచుందు రో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 75

చ. పరుసము లాడుదుష్టులను పాపములన్ రహి సల్పుక్రూరులన్
నిరసనభావముఁ గొని పునీతులఁ జేయదు లోకమాత ; త
న్నరులిలఁ జచ్చినంతటనె నారకదుఃఖములం గృశింతు రో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 76

చ. పురుషుఁడు రెండుకర్జముల బూజ్యత జెందును నెట్టు లన్ననో ?
పరుసము లాడకుండుటలు పాపము వచ్చునటన్న కార్యముల్
దొలఁగుట లుత్తమంబులని తోషముతో బుధు లెల్లఁ దెల్పరే ?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 77

చ. సరసురలాడు చూడ్కులను సుంతయు మెత్తనగాని చిత్తమున్
దురుసుదనంపుమాటలును దుష్కృతకార్యములన్ ఘటించుటల్
పరులకు హానిఁ జేయుటలు పాపులలక్షణ మంచుఁ దెల్పెదన్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 78

చ. సరసుల జ్ఞానులన్ బుధుల సత్కవిచంద్రుల యజ్ఞకర్తలన్
తఱచు పరోపకారగుణ ధార్మికులన్ గురుసన్నుతాఖ్యులన్
హరిని భజించు భక్తులను హ్లాదముతోడను గాచి పెంతువో
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 79

చ. పరమపతివ్రతాంగనల భర్తృపదాంబుజబంభరాళినిన్
గురువుల పాదపద్మములఁ గూర్మిని బట్టెడి శిష్యబృందమున్
పరమపదంబుఁ జేర్చుటకు భక్తులుగా గణియింతు వెప్పుడున్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 80

చ. శరము ఘటించి ముందుగ నిశాచరి తాటకి నేల వ్రాల్చియున్
పురిటినిసుంగు పోతకిని పూతన ప్రాణములన్ హరించియున్
దురితనివారణా ! యెవరితో సరిపోలని ముక్తిఁ గూర్పవే ?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 81

చ. కురుపతిఁ జంపి రాజ్యమునఁ గోరిక తీరఁగ ధర్మరాజునున్
నరపతిఁ జేసి ద్రౌపదికి నాటిన దుఃఖమహాగ్ని నార్పవే ?
పరమవిధేయు లౌచు నిను భక్తిని గొల్చిన లోప ముండునే ?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 82

చ. ఉరమున కౌస్తుభాభరణ మొప్పఁగఁ దాల్చినవాఁడవండ్రు; యా
సిరి నెచటన్ ధరించితివో ? చెప్పుము నిక్కము సంశయించెదన్
ధరణి నమూరె ? శృంగమునఁ దాల్చుట లాదివి నీవిచిత్రముల్
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 83

చ. మఱి మధురాపురిన్ విడిచి మాగధుధాటికి నోడి పాఱవో ?
నుఱుముఁగ లేక కాలయవనున్ మటుమాయల నీరు సేయవో ?
నటకుని రూపుమాపుటకు న్యాయము ? సత్యను ముందుఁ బెట్టవో ?
తిరుపతి వెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 84

చ. సరిగ రణంబుఁ జేయుటకుఁ జాలినవాఁడవె ? వాలి నక్కటా !
మఱుగుననుండి కొట్టితివి; మానవిహీనముగాఁ దలంపవో ?

తలుగు సుకీర్తివల్లగుల దార్ఢ్య మటంచు స్మరింపవైతివో
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 8!

చ. దురితము లెన్ని చేసితినో? దుష్టుఁడ నౌచు జన్మ మాది నా
మొఱవిని దాసదోసములు మ్రొక్కులతో సరిపెట్టు మయ్యయో
వరదుఁడ నీకు సేవకుడ సత్యములన్ నిరుపించితి న్నడున్
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 8

చ. పరిపరి కర్మబంధములఁ బాయక పుట్టుచు గిట్టుచుండుటల్
నరునకు నైజధర్మములు న న్నిటు లీపుడుఁ బుట్టకుండ; నీ
దరిసెన మిచ్చి జన్మమును ధన్యతఁజేసి యనుగ్రహింపుమా
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 8

చ. కరములు పాదముల్ గనులు కర్ణశిరంబులు జిహ్వ లాదిగా
స్థిరమగు చిత్తశుద్ధిని నశేషము నిన్నె తలంచునట్లుగా
వర మిడుమయ్య మే మిడెదు వందనముల్ శత సుందకో మ్మిమ్మ వే
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 8

చ. ధర శిరముంచి మ్రొక్కెదను తామసవర్జితచిత్తశుద్ధిఁ గిం
కరుఁడను నే నటంచు నినుఁ గాంచెదఁ గన్నులకర్వుఁ దీరఁగా
హరి కిదె యర్పణంబనుచు నాత్మ సమస్తము ధారవోసెదన్
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 8

చ. తనువులు నాత్మసంపదలు ధారుణిలో గల సర్వసంపదల్
నరునకు నొక్కటొక్కటిగ వాంఛలు దీరఁగ వచ్చుఁగాని; నీ
కరుణకుఁ బాత్రుఁడైన నరుఁడు కాలమహాంబుధి నీద లేఁడుగా?
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 9

చ. సిరుల నొసంగి మర్త్యులను జిక్కులువెట్టును నీకళత్ర మా
మరుఁడు కుమారుఁ డింతయును మానములేక మనసు ల్వలాగ్చెదున్
దురితము లాచరించుటకు దూబనిశాకరుఁ డచ్చుకట్టు శ్రీ
తిరుపతి వెంకటేశ్వర! సుధీనుత చారుశరీర! శ్రీధరా! 9

చ. పురుషుల స్త్రీల బిడ్డలను పూజ్యుల దుష్టుల పుణ్యమూర్తులన్
గురువుల శిష్యులన్ జడుల కుంటి ననాథుల గ్రుడ్డిగూనులన్
విరివిగ సృష్టియం దిడుచు వృద్ధి బెడంగు లొసంగు కేశవా!
తిరుపతి వెంకటేశ్వర! మునినుత చారుశరీర! శ్రీధరా! 92

చ. పసులకుఁ గీడుఁ జేయుటకు బ్రాణ మదెట్టులు సమ్మతించునో?
తనయుల బిడ్డలన్ మనము దా గణియించుచుఁ బరాత్మ తెల్పెనో?
పసులు ఘనంబు లన్యమని చిత్తములన్ వలపోయ రయ్యయో!
తిరుపతి వెంకటేశ్వర! మునినుత చారుశరీర! శ్రీధరా! 93

చ. గిరిపయి నుండుటన్ మిగుల కీర్తిగదా యని శేషశైలమున్
స్థిరముగ నుండె నా వెనుక శ్రీగిరిం దల మల్లికార్జునుం
డరి నికరంబులన్ దునుము నారసింహుఁడు సింహాచిహ్నభూ
ధరమునఁ గాపురంబుల విధాన మటంచు జరించు టర్ఘ్యమో
తిరుపతి వెంకటేశ్వర! మునినుత చారుశరీర! శ్రీధరా! 94

చ. హరి కలి వెంకటేశ్వరుఁడునై యవతారము దాల్చెనండ్రు; ని
న్నరిదిగ జూడ వచ్చెదరు వేనకు వేలు జనంబు లెప్పుడున్
కరుణను వారి నందరిని గాంచియు మోక్షసుఖంబు లిత్తువో
తిరుపతి వెంకటేశ్వర! మునినుత చారుశరీర! శ్రీధరా! 95

చ. వరయమునాజలంబులను వల్లవకాంతలు తొల్లఁ జేలముల్
సరగున నాక్షి మెచ్చుటగ జల్లుల నాడుచునుంట గాంచి యున్
దారకొని కోకలన్నియును దోఁచి తరూలునఁ గ్రాన్న నెక్కి సుం
దరులు గరంబు లెత్తుకొని చూపిన నిర్వసనంబు తీయనే?
తిరుపతి వెంకటేశ్వర! మునినుత చారుశరీర! శ్రీధరా! 96

చ. గరళము దిన్నవాఁడు లయకారుఁడు శ్రీశివనందు లెన్నగా
చరణము లానువాఁడుఁ గజచర్మము నాల్చిన బిచ్చగాఁడు వ

ద్ధరకుఁ బ్రియుండు భూతపతి రుక్మిణి నీ కొకతో డుదొంగ నూ?
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా! 97

చ. విరు లివి చంపకంబులని వేమగిరి న్నివసించి నీయెడన్
దిరమగు భక్తి గల్గుటను దేవర ! గూర్చి రచించివార మీ
వరశతకంబుఁ జేకొనుము వచ్చి సమర్పణజేసినార మో
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 98

చ. కరములు గల్గినందులకు కౌగిటముల్ కలముల్ గ్రహించి మే
మిరువదియొక్క-రోజులకు నింపగు నీశతకంబు పూర్తిగా
సరిగను నొండెపాసమున జంపకమాలగ గూర్చినార మో
హరి ! హర ! వేదపోషక ! జోహారులు లక్ష లనుగ్రహింపుమా !
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 99

చ. సరముగఁ గూర్చినాము మృదుచంపకముల్ విన; నొండుపుష్పముల్
దొరకవటంచు నూటొకటి దోహలమయ్యె గ్రహింపు మన్న ! నీ
చరిత కవిత్వ మల్లితిమి చాలును జన్మలు ధన్యమయ్యె; పాఁ
దిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 100

చ. దురితవిదూర ! నిన్నుఁ గన దూరమునుం డిట వచ్చినార మే
మఱువదికిన్ సమీపమగు యబ్దములు న్గల పెద్దవార; మే
హారణము లేయులేని సిరు లబ్బని పేదలమంచుఁ దంశ్రి నీ
చరణసరోజకల్పరుహా సాక్షి వచింతుము సర్వమంగళా !
తిరుపతివెంకటేశ్వర ! సుధీనుత చారుశరీర ! శ్రీధరా ! 101

ఓంతత్ సత్ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీవెంకటేశ్వరచరణారవిందార్పణమస్తు.

శ్రీరామా ప్రెస్, రాజమండ్రి.